క్లుప్తంగా

మక్కా కాంకిడి పండగ



పూజలు చేస్తున్న సభ్యులు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని బత్తీస్‌గడ్ ప్రాంతంలో ఉన్న కాలభైరవ స్వామి ఆలయంలో భావసార్ క్షత్రియ సమాజ్‌వారి ఆధ్వర్యంలో శుక్రవారం మక్కా కాంకిడి పండుగ నిర్వహించారు. వినాయక చవితి తర్వాత ఈ పండగ నిర్వహిస్తామని సభ్యులు పేర్కొన్నారు. ఆ సంఘం అధ్యక్షుడు అంబేకర్ విజయ్, కోశాధికారి రాహుల్, ఉపాధ్యక్షుడు భూమన్న, సురేశ్, శంకర్, దత్తు ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి టాస్ పరీక్షలు

నిర్మల్ రూరల్: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) ఆధ్వర్యంలో పది, ఇంటర్ పరీక్షలను సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్లు డీఈవో రామారావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ పరమేశ్వర్ తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు అక్టోబర్ 6 నుంచి 13 వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పది, ఇంటర్ పరీక్షలకు వేర్వేరుగా కేంద్రాలు ఉంటాయని తెలిపారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్ష, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 గంటల వరకు మరోటి ఉంటుందని వివరించారు.

'గిరి' విద్యార్థులకు చేయూత



కొలాంగూడలో విద్యార్థులతో సభ్యులు

ఖానాపూర్: మండలంలోని దేవునిగూడెం, కొలాంగూడ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 45 మంది గిరిజన విద్యార్థులకు శుక్రవారం ఓకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యాసామగ్రి అందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఒడ్డెపల్లి కృష్ణంరాజు విద్యార్థులకు రూ.25వేల విలువైన స్కూల్ బ్యాగులు, నోట్‌ బుక్‌లు, ఇతర స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదివేలా ఓకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహకారం అందిస్తున్నట్లు కృష్ణంరాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు.

'గోపాలమిత్ర' జిల్లా కార్యవర్గం

నిర్మల్‌టౌన్: పశుసంవర్ధక శాఖకు అనుసంధానంగా పనిచేసే గోపాలమిత్రల జిల్లా కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లాకేంద్రంలోని గోపాలమిత్ర భవనంలో ఎన్నుకున్నారు. ఇందులో జిల్లా అధ్యక్షుడిగా జంగం సురేందర్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా మొగులాజీ, కోశాధికారిగా మదన్‌లాల్, సలహాదారులుగా అజీమ్ పాషా, జీవన్, భోజన్న, సాయన్న, పోశెట్టి, భూషణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మాజీ ఎంపీపీ మృతి

తానూరు: మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ పోతాజీరావ్ పటేల్(80) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఈయన గతంలో ఎంపీపీ, జెడ్పీటీసీ గా ఐదు సార్లు తానూరు సర్పంచ్‌గా సేవలందించా రు. శనివారం తానూరులో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

కడెం: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో చేపట్టే మహాధర్నాను విజయవంతం చేయాలని పీఆర్టీయూ మండల అధ్యక్ష,కార్యదర్శులు బోయిని వెంకటరమణ, బొమ్మిడి మహేశ్వర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. పీఆర్టీయూ నాయకులు మెరుగు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరాములు, అఖిల్‌అంజుమ్, నాగరాజు, నారాయణ, మురళీ, రేణుక, తిరుపతమ్మ తదితరులున్నారు.

స్థలాలు మంజూరు చేయాలి

నిర్మల్‌చైన్‌గేట్: అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కొండూరి రవీందర్, వెంకగారి భూమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి ఏవో సూర్యారావుకు వినతిపత్రం అందజేశారు. జాతీయ కమిటీ సభ్యులు గాండ్ల రాజశేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు టి.రవీందర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కుంటాల: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మిగిలి ఉన్న ఖాళీల భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎత్రాజ్ రాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో 14 సీట్లు, ఏడో తరగతిలో 19, తొమ్మిదో తరగతిలో 06, ఇంటర్ ఫస్టియర్‌లో 40, సెకండియర్‌లో 30 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో పరీక్ష రాసినవారితోపాటు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు మాత్రమే అర్హులని సూచించారు.

జోరు వాన బీభత్సం



కుస్లీ గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డు దుస్థితి



కుంటాల : వెంకూర్‌లో పరిశీలిస్తున్న అధికారులు



దిలావర్‌పూర్: మాడేగాంలో చేనులో ఇసుక..



కుభీర్‌లోని మేదరివాడలో ఓ ఇంటి వద్ద వరద



కుభీర్ ఆసుపత్రిలో నిలిచిన వరద



నర్సాపూర్(జి)లో దేవుని చెరువుకట్టకు పడిన గండి



లక్ష్మణచాంద: చింతల్‌చాంద గ్రామం వద్ద రైతులతో ఎస్ఈ సాలియా నాయక్



లోకేశ్వరం: సుద్దవాగు ఉధృతికి పుస్పూర్‌లో దెబ్బతిన్న కంది పంట

- దెబ్బతిన్న రోడ్లు, మునిగిన పంటలు
- పలుచోట్ల సర్వే చేసిన అధికారులు
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన

నిర్మల్: భారీవర్షాలకు నర్సాపూర్(జి) మండలంలోని బూరుగుపల్లి(జి) తండా శివారులో 11 కేవీ విద్యుత్ స్తంభం నేలకొరిగింది. విద్యుత్‌శాఖ అధికారులు.. గ్రామస్తుల సాయంతో స్తంభాన్ని కర్రలతో నిలిపి కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు. బూరుగుపల్లి (జి), కుస్లీ, తిమ్మాపూర్ (జి) గ్రామాల రోడ్లు దెబ్బతిన్నాయి. కుస్లీకి వెళ్లే ఆర్టీసీ బస్సును అధికారులు రద్దు చేశారు.

నర్సాపూర్ (జి) మండలంలోని నందన్, చాక్‌పల్లి, అంజనీతండా, సాయినగర్ తండా, కుస్లీ గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను శుక్రవారం ఏవో రాంచందర్ నాయక్ పరిశీలించారు. మండలంలోని 10 గ్రామాల్లో 370 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. ఏఈఓలు భాగ్యలక్ష్మి, రమ్య ఉన్నారు. నందన్ ఎక్స్‌రోడ్డు వద్ద రోడ్డు కోతకు గురై భారీ గుంత ఏర్పడింది.

గండి పరిశీలించిన మాజీ మంత్రి

నర్సాపూర్(జి) మండలకేంద్రంలో గండిపడిన దేవుని చెరువుకట్టను శుక్రవారం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పరిశీలించారు. మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. మాజీ జెడ్పీటీసీ చిన్న రామయ్య, రాంరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఇంద్రకరణ్ రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తాం

లక్ష్మణచాంద: భారీ వర్షాలకు విద్యుత్‌శాఖకు నష్టం వాటిల్లిందని.. త్వరలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఎస్ఈ సాలియా నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం గోదావరి ముంపు ప్రాంతాలైన మండలంలోని చింతల్‌చాంద, చామన్‌పెల్లి గ్రామాల్లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ 11 కేవీ లైన్‌కు చెందిన 20 స్తంభాలు విరిగిపోయాయని.. 25 కేవీలైన్ ట్రాన్స్‌ఫార్మర్లు 5 పడిపోగా.. 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు 12 నీటిలో మునిగాయని పేర్కొన్నారు. ఇందులో డీఈ నాగరాజు, ఏఈ మహేశ్ తదితరులు ఉన్నారు.

చింతల్‌చాంద వైపు నిలిచిన రాకపోకలు

లక్ష్మణచాంద: గోదావరిలో నీటి మట్టం పెరగడంతో మండలంలోని లక్ష్మణచాంద నుంచి చింతల్‌చాంద, గుమ్మిర్యాల్ గ్రామాల వైపు రాకపోకలు నిలిచిపోయాయి. తహసీల్దార్ సరిత, ఎంపీడీవో రాధ, ఎస్సై శ్రీనివాస్‌లు చింతల్‌చాంద వంతెన వద్దకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు.



నర్సాపూర్(జి) మండలం బూర్గుపల్లి(జి) శివారులో స్తంభాన్ని సరిచేస్తున్న అధికారులు, గ్రామస్తులు

కుంటాల: మండలంలోని గ్రామాల్లో ఏవో విక్రమ్ పర్యటించి దెబ్బతిన్న పంటల వివరాలు నమోదు చేసుకున్నారు. ఏఈవోలు గణేశ్, హర్షిత, చైతన్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

దిలావర్‌పూర్: పంటలను భారీ వర్షాలు దెబ్బతీశాయని మండలంలోని రైతులు వాపోతున్నారు. మాడేగాం గ్రామంలో తనకున్న ఐదెకరాల పత్తి చేనులో ఇసుక మేటలు వేసినట్లు కదం సాయినాథ్ అనే రైతు రోదిస్తున్నాడు.

కుభీర్: మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బెల్గాం, దార్‌కుభీర్, బెల్గాం తండా, సిర్పెల్లి, వాయి గ్రామాల వద్ద ఉన్న లోలెవల్ వంతెనలపై వరద ఉధృతంగా ప్రవహించింది. పల్సి గ్రామంలో కొందరి ఇళ్లలోకి, కుభీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, కుభీర్‌లోని మేదరివాడలో వరద చేరింది. తహసీల్దార్ శివరాజ్, ఎంపీడీవో సాగర్‌రెడ్డి గ్రామాలు తిరుగుతూ పరిస్థితిని సమీక్షించారు. మండలంలో 118 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

లోకేశ్వరం: ఎడతెరిపి లేని వర్షాలకు భైంసా గడ్డెన్నవాగు ప్రాజెక్టు ఉధృతికి మండలంలోని పుస్పూర్, హథ్‌గాం, సాథ్గాం, హవర్గ, మన్మద్, బిలోలి, పోట్‌పల్లి గ్రామాల్లోని పంటలు దెబ్బతిన్నాయి. శుక్రవారం సుద్దవాగు ప్రాజెక్టు ఐదు గేట్లు ఎత్తడంతో దిగువ ప్రాంతాలైన పుస్పూర్, బిలోలి, సాథ్‌గాం, హథ్‌గాం, హవర్గ గ్రామాల్లో పత్తి, సోయా, పసుపు, మినుము, కంది పంటలు దెబ్బతిన్నాయి. పుస్పూర్-బోరిగాం, సాథ్‌గాం-పెండ్‌పల్లి గ్రామాల మధ్య సుద్దవాగుపై నిర్మించిన లోలెవల్ వంతెనపై వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలను నిలిపివేశారు. తహసీల్దార్ సర్ఫరాజ్ నవాబ్, ఎంపీడీవో సోలమాన్‌రాజ్, ఆర్ఐ లలిత నిలిపివేశారు.

ముధోల్: ముధోల్ బస్టాండ్ నుంచి గాంధీచౌక్ వెళ్లే రోడ్డు జలమయం కావడంతో గ్రామస్తులు ఇబ్బంది పడ్డారు. డ్రెయినేజీలు సక్రమంగా లేక నీరంతా మహాలక్ష్మి ఆలయం వద్దకు చేరి రాకపోకలు స్తంభించాయి. ప్రభుత్వ ఆసుపత్రి భవనం ఉరుస్తోంది.

ఖానాపూర్:గోదావరి నది ఉగ్రరూపం దాల్చుతుండటతో పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో గోదావరి వద్ద నిర్మించిన శ్మశాన వాటిక మునిగిపోయింది. గంగాగౌరీ ఆలయం, ఎల్లమ్మ ఆలయం తదితర ప్రాంతాల వైపు వరద చేరుతోంది.



లోకేశ్వరం: సాథ్‌గాంలో వంతెన వద్ద తహసీల్దార్ సర్ఫరాజ్ నవాబ్, ఎంపీడీవో సోలమాన్‌రాజ్



ముధోల్‌లో బస్టాండ్ నుంచి గాంధీచౌక్ వరకు రోడ్డుపై వరద



లోకేశ్వరం: కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఆర్ఐ లలిత

వర్షానికి కూలిన ఇళ్లు

లోకేశ్వరం: భారీవర్షాలకు మండలకేంద్రంలోని బోయిడి యోగేష్ ఇల్లు కూలిపోయాయి. శుక్రవారం ఆర్ఐ లలిత, ఎంపీడీవో సోలమాన్‌రాజ్, గ్రామ కార్యదర్శి రాజేశ్వర్ ఇళ్లను పరిశీలించి విచారణ చేపట్టారు. పరిహారం కోసం నివేదిక పంపనున్నట్లు వారు పేర్కొన్నారు. రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

లక్ష్మణచాంద: వర్షాలకు మండలంలో 5 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తహసీల్దార్ సరిత పేర్కొన్నారు. వడ్యాల్ తండా, వడ్యాల్, రాచాపూర్, చింతల్‌చాంద, మల్లాపూర్ గ్రామాల్లో ఒక్కోటి చొప్పున పాక్షికంగా కూలిపోగా వీటి వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.

'విజిలెన్స్ విచారణ జరిపించాలి'

ముధోల్: మండలంలోని గ్రామాల్లో ఉపాధిహామీ పథకం కింద పూర్తయిన సీసీ రోడ్లపై విజిలెన్స్ విచారణ జరపాలని మాజీ ఎంపీపీ ఎజాజోద్దిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ముధోల్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. మండలానికి సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి సుమారు రూ.3కోట్ల 50లక్షలను ప్రభుత్వం మంజూరు చేయగా.. సుమారు రూ.50 లక్షల మేర అవినీతి చోటు చేసుకుందని ఆరోపించారు. కాంట్రాక్టర్‌కు లాభం చేకూర్చేందుకే ఒకే గ్రామంలో ఒక సీసీ రోడ్డుకు క్యూబిక్ మీటర్‌కు రూ.6,096, మరో సీసీ రోడ్డుకు క్యూబిక్ మీటర్‌కు రూ.7,060 పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు ఎంబీలో నమోదు చేశారని పేర్కొన్నారు. అధికారులు ఇష్టానుసారం రేట్లు పెంచడంతో అవినీతి చోటు చేసుకుందని.. సమగ్ర నివేదికల కోసం విజిలెన్స్ ద్వారా విచారణ జరిపించాలని కోరారు. మాజీ సర్పంచ్‌లు రాంరెడ్డి, రాజేందర్ రెడ్డి, సాయినాథ్, మాజీ ఎంపీటీసీ పోతన్నయాదవ్, ఖలీద్, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

పర్యటించిన ఎమ్మెల్యే, ఐకేరెడ్డి

సారంగపూర్: వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, పంటలను నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేందర్‌రెడ్డి, మాజీ మంత్రి ఐకే రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే.. ఆలూరు, బోరిగాం, వంజర్, కంకెట గ్రామాల్లో పర్యటించి పీఆర్ ఏఈ దేవిదాస్, అధికారులతో మాట్లాడారు. రోడ్లు, వంతెనలకు మరమ్మతులు చేపట్టి రైతుల వివరాలు ప్రభుత్వానికి పంపించాలని ఆదేశించారు. సాహెబ్‌రావు, కాల్వ నరేష్, తోట భోజన్న, విలాస్, తిరుమలచారి తదితరులు ఉన్నారు.

సారంగపూర్: మండలంలోని తాండ్ర(జి), వంజర్, స్వర్ణ నది పరివాహక ప్రాంతాల్లో నష్టపోయిన పంటలను, వంతెనలను మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పరిశీలించారు. రైతులను ఓదార్చి అండగా ఉంటామని భరోసానిచ్చారు. మాధవరావు, రాజ్ మహ్మద్, శ్రీనివాస్‌రెడ్డి, మధు, మండల కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.

నష్టపోయిన వారిని ఆదుకోవాలి

భైంసాటౌన్: భారీ వర్షాలకు నష్టపోయిన వారిని ఆదుకోవాలని బీజేపీ పట్టణ నాయకులు కోరారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ విశ్రాంతిభవనం వద్ద కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలిసి విన్నవించారు. పట్టణంలోని ఏడు, పది వార్డుల్లో గడ్డెన్నవాగు ప్రాజెక్టు వరదతో ముంపునకు గురవతున్నాయని పేర్కొన్నారు. పట్టణాధ్యక్షుడు రావుల రాము, పోశెట్టి, రాజన్న, తదితరులున్నారు.

లక్ష్మణచాంద: నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ భారతీయ కిసాన్ సంఘ్ సోన్, లక్ష్మణచాంద మండలాల అధ్యక్షుడు సంతసాగర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తహసీల్దార్ సరితకు వినతి పత్రం అందజేశారు. గంగారెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, మల్లేష్, నరేశ్ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని పీచర, చింతల్‌చాంద, ధర్మారం, చామన్‌పెల్లి గ్రామాల్లో మునిగిన పంట లను బీజేపీ నేతలు.. అధికారులతో కలిసి పరిశీలించారు. బీజేపీ మండలాధ్యక్షుడు చిన్నయ్య, అడ్వాల రమేశ్, శ్రీధర్ రెడ్డి, రాజేశ్వర్, ఏవో వసంత్‌రావు, ఏఈవో మానిక, పవిత్ర ఉన్నారు.

భైంసాలో ముందస్తు చర్యలు



రాహుల్‌నగర్‌లో ఇంటిని ఖాళీ చేయిస్తున్న ఎస్సై



బోట్ సిద్ధం చేసిన ఎస్‌డీఆర్ఎఫ్ బృందం

భైంసాటౌన్: గడ్డెన్నవాగు ప్రాజెక్టుకు భారీ ఇన్‌ఫ్లో హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. వరద ప్రభావిత ప్రాంతాలైన రాహుల్‌నగర్, ఆటోనగర్‌లో ఇళ్లు ఖాళీ చేయించా రు. స్థానికులను పునరావాస కేంద్రాలకు తరలించి ఆశ్రయం కల్పించారు. సబ్ కలెక్టర్ సంకేత్‌కుమార్ పరిస్థితి సమీక్షించారు. వరదలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు బోట్లను అందుబాటులో ఉంచారు. ఫైర్ సేఫ్టీ జిల్లా అధికారి ప్రభాకర్, భైంసా అధికారి రవి సిబ్బందితో ఏర్పాట్లు చేశారు.

పేకాడుతున్న ఏడుగురి అరెస్ట్

భైంసాటౌన్: పట్టణంలోని ఏపీ నగర్‌లో పేకాడుతున్న ఏడుగురిని పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. కాలనీలోని బహిరంగ ప్రదేశంలో పేకాడుతున్నారనే సమాచారం మేరకు ఎస్సై నాగభూషన్ ఆధ్వర్యంలో దాడి చేశారు. దీంతో వారి నుంచి రూ.9710 నగదు, 104 పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

జాతీయ క్రీడా దినోత్సవం

కడెం: మండలంలోని లింగాపూర్ గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెచ్ఎం బచ్చు వెంకటరమణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని ద్రోణ ఉన్నత పాఠశాలతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎం గంగాధర్, కరస్పాండెంట్ సురేశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలకేంద్రంలోని కల్లూరు వాసవి కళాశాల, సృజన విద్యానిలయం, శాంతినికేతన్ పాఠశాలల్లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం ,తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాళ్లు కొత్తకాపు గంగన్న, సాయిలు, శ్రీనివాస్, సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, జానకీరామ్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కడెం: లింగాపూర్‌లో నివాళులర్పిస్తున్న టీచర్లు

దిలావర్‌పూర్: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడా దినోత్సవం నిర్వహించారు.

భైంసాటౌన్:పట్టణంలోని జీఆర్‌పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవం, క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రఘునాథ్, రాజు, పీడీ ఓం ప్రకాశ్, సీనియర్ అధ్యాపకులు భీంరావు తదితరులున్నారు.

'యూరియా సరఫరాలో విఫలం'

నిర్మల్‌చైన్‌గేట్: తెలంగాణలోని రై తులకు సరిపడా యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రైతుసంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు. నాయకులు ఎస్.విలాస్, ఎస్ఎన్‌రెడ్డి, భూక్య రమేశ్, అనంతరావు, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో ట్రాఫిక్ ఇక్కట్లు

ఖానాపూర్: ఇటీవలి వర్షాలకు కామారెడ్డి వద్ద ఎన్‌హెచ్-44 తెగిపోవడంతో అధికారులు ఆ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిపివేశారు. దీంతో నిర్మల్ పట్టణంలోని కొండాపూర్ బైపాస్ మీదుగా మామడ, ఖానాపూర్‌తోపాటు జగిత్యాల జిల్లా మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల నుంచి కరీంనగర్ వైపు దారి మళ్లించారు. దీంతో ఖానాపూర్‌లో నిలిచిన రోడ్డు వైడింగ్ పనులతో రోడ్డంతా ఇరుకుగా మారింది. దీనికి తోడు భారీవాహనాలు, కంటైనర్లు ఖానాపూర్‌లోని వన్‌వే ద్వారా నెమ్మదిగా వెళ్లాల్సి రావడంతో పట్టణ ప్రజలు, వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



జగన్నాథ్‌రావు చౌరస్తాలో నిలిచిన వాహనాలు

వినాయకుడికి పూజలు



భైంసారూరల్ : మాటేగాంలో కొరడి గణపతిని దర్శించుకుంటున్న భక్తులు

భైంసారూరల్: మండలంలోని మాటేగాంలో కొలువుదీరిన కొరడి గణేశుడిని దర్శించుకునేందుకు శుక్రవారం భక్తులు తరలివచ్చారు.

లోకేశ్వరం: మండలంలోని అబ్దుల్లాపూర్‌లో కర్రమోక్ష గణపతి, హవర్గలోని మట్టి గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. మోక్ష గణపతికి అదే గ్రామానికి చెందిన క్యామ శ్రీనివాస్ రూ.2లక్షల విలువైన వెండి కిరీటం చేయించారు.

నిర్మల్‌టౌన్: నిర్మల్ ప్రెస్‌క్లబ్‌లో కొలువుదీరిన మట్టి గణపయ్యను డాక్టర్ దేవేందర్‌రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం అన్నదానంచేశారు.

ముధోల్: మహారాష్ట్రలోని పండరీపూర్‌లో కొలువుదీరిన విఠలేశ్వరుని అవతారంలో మండలకేంద్రంలోని మహాలక్ష్మి గల్లీలో భగత్‌సింగ్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయకుడు దర్శనమిచ్చాడు.



లోకేశ్వరం : అబ్దుల్లాపూర్‌లో వెండి కిరీటం అందించిన శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న సభ్యులు



తానూరు: భోసిలో కర్ర వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న ఏఎస్పీ అవినాష్ కుమార్

తానూరు: మండలంలోని భోసి గ్రామంలో కొలువుదీరిన కర్ర వినాయకుడి దర్శనానికి భక్తులు పోటెత్తారు. భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్ స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. భైంసా ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావ్ పటేల్, ఆలయ కమిటీ అధ్యక్షుడు బాలేరావ్, బాలాజీ ఉన్నారు.

ఇళ్ల పనులు వేగవంతం చేయాలి

లోకేశ్వరం: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఎంపీడీవో సోలమాన్ రాజ్, కార్యదర్శి రాజేశ్వర్ ఉన్నారు.

పనికి సమాన వేతనం ఇవ్వాలి

నిర్మల్‌చైన్‌గేట్: ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ కోరారు. రెండో ఏఎన్ఎంలు, 104 సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. సెకండ్ ఏఎన్ఎంలకు ప్రస్తుతం అమలు చేస్తున్న ఎన్‌సీడీ ఆన్‌లైన్ విధానం రద్దు చేసి డీవోల ద్వారా పనులు నిర్వహించేలా చూడాలన్నారు.

సంక్షిప్త వార్తలు

2024 డిసెంబర్‌లో నిర్వహించిన రెగ్యులర్ ఏఎన్ఎం పోస్టుల పరీక్ష ఫలితాలు వెంటనే విడుదల చేయాలన్నారు. 104 ఉద్యోగులు ఐదు నెలలుగా వేతనాలు రావడం లేదని తెలిపారు. నిరసనలో జిల్లా అధ్యక్షురాలు సుజాత, ఉపాధ్యక్షులు రాధిక, సుగుణ, యోచన, జిల్లా ప్రధాన కార్యదర్శి సరస్వతి, సహాయ కార్యదర్శులు పద్మ, సుమిత్ర, రాధ, రేష్మ, సాయవ్వ, కోశాధికారి సుజాత, 104 యూనియన్ అధ్యక్షుడు రాజేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, కోశాధికారి భాస్కర్, కార్యదర్శి పోశెట్టి పాల్గొన్నారు.

'కేసు కొట్టివేయడంపై హర్షం'

ఖానాపూర్: గత ప్రభుత్వ హయాంలో తమపై అక్రమంగా నమోదైన కేసును ఖానాపూర్ జేఎఫ్‌సీఎం కోర్టు కొట్టివేయడంపై శుక్రవారం కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని కోర్టు బయట విలేకరులతో వారు మాట్లాడారు. మామడ మండలం పొన్కల్‌లో జామ మసీదు నిర్మాణం కోసం ఇసుక తరలించేందుకు కలెక్టర్ అనుమతిచ్చినా స్థానిక అధికారులు అడ్డుకున్నారన్నారు. ఈ విషయమై ప్రశ్నిస్తూ అప్పటి మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిన్నం సత్యం ఆధ్వర్యంలో పొన్కల్ మసీదు అధ్యక్షుడు సయ్యద్ ఆజం, ఖానాపూర్ జామా మసీదు అధ్యక్షుడు జహీర్ అహ్మద్, ఖానాపూర్ మైనార్టీ నాయకులు అమానుల్లా ఖాన్, షబ్బీర్ పాషా తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారని పేర్కొన్నారు. దీంతో తమపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. స్థానిక న్యాయవాది ఆసిఫ్ అలీ కేసును వాదించగా కోర్టు కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చిందని న్యాయవాది తెలిపారు.